R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 116 శనివారం 29 - 03 - 2025 ఎడిటర్ : కొండా ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వెల : 04

## అత్యంత శక్తిమంతుల జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా
- వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం
- గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం



ఢిల్లీ: తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైౖ వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

విధానపరమైన నిర్ణయాలతో...
రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి.

పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే లిద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు.

భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.



## క్రీడల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం

### జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలకు హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : క్రీడల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించవచ్చని, క్రీడలను ప్రోత్సహించడం అంటే భవిష్యత్ తరాలను నిర్మించడమేనని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న , 4 వ కియో జాతీయ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోటీలకు అయన ముఖ్య అతిది గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, క్రీడా మైదానాల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని, అన్ని వయసుల వారికి వర్గాల వారికి క్రీడలు ఎంతో అవసరమని రాష్ట్ర ప్రభుత్వము క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న క్రీడా మైదానాలను క్రీడాకారులు విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్రీడల పై ఆసక్తి ఉంది కాబట్టే క్రీడలకు అధిక బడ్జెట్ కేటాయింపులు జరిగాయని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడా మైదానాల వైపు మళ్ళే దిశగా ప్రభుత్వము వివిధ క్రీడా కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. శాసనమండలి సభ్యులు, తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కరాటే క్రీడకు తెలంగాణలో పల్లె పల్లెలో ఎంతో ఆదరణ ఉందని, అనేక మండల కేంద్రాల్లో కరాటే శిక్షణ కేంద్రాలు విరివిగా ఉన్నాయని ఆయన అన్నారు. జాతీయ కరాటే ఛాంపియన్షిప్ దిగ్విజయంగా నిర్వహిస్తున్న తెలంగాణ లో భవిష్యత్తులో ఆసియన్ కరాటే ఛాంపియన్షిప్ కూడా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిలాష అని , త్వరలోనే ఆసియన్ కరాటే ఛాంపియన్షిప్ ను హైదరాబాద్ లో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మరిన్ని జాతి అంతర్జాతీయ పోటీలు హైదరాబాదులో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్ని క్రీడా ఫెడరేషన్లు హైదరాబాద్ వైపు చూస్తున్నాయని అన్నారు. గ్రామస్థాయి నుండి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాల్లో భాగమే ఈ క్రీడా పోటీల నిర్వహణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండి శ్రీమతి సోనీ బాలాదేవి, భారతక్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, ఒలంపియన్ బాక్సర్ నికత్ జరిన్, కరాటే ఇండియా ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ శర్మ కార్యదర్శి సంజీవ్ జాంగ్ర, కోశాధికారి బంకిన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీర్తన్ వివిధ రాష్ట్రాల కరాటే అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు

## వానాకాలం 2025 పంటకాలానికి కావల్సిన విత్తనాలు

### సరఫరా, లభ్యతపై సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల
### విత్తనోత్పత్తి రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు



వ్యవసాయశాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం 2025కు సంబంధించి విత్తనాల అవసరం, లభ్యత మరియు సరఫరాపై రాష్ట్రస్థాయి వ్యవసాయాధికారులతో విత్తన కంపెనీ ప్రతినిధులతో శుక్రవారం హైదరాబాద్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ డైరెక్టర్, గోపి మాట్లాడుతూ, వానాకాలం 2025 లో 66.80 లక్షల ఎకరాలలో వరి, 6 లక్షల ఎకరాలలో మొక్కజొన్న, 50 లక్షల ఎకరాలలో ప్రత్తి, 9 లక్షల ఎకరాలలో సోయా చిక్కుడు సాగు కాగలదని అంచనా వేయడం జరిగిందని, దానికి తగ్గట్లుగా 16.70 లక్షల క్వింటాళ్ళ వరి విత్తనాలు, 0.48 లక్షల మొక్కజొన్న, 89 లక్షల ప్రత్తి ప్యాకేట్లు, 1.35 లక్షల క్వింటాళ్ళ సోయాచిక్కుడు విత్తనాలు అవసరమవుతాయని, వరిలో సన్న బియ్యం సాగు ఈ సారి ఇంకా పెరిగే అవకాశమున్నందున సన్నరకాల విత్తనాలను అధికమొత్తంలో అందుబాటులో ఉంచడానికి ఏర్పాట్లు చేశామని చెప్పారు. ప్రత్తికి సంబంధించి 2.4 కోట్ల ప్రత్తి విత్తన ప్యాకేట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, జిల్లాల వారిగా, ప్రాంతాల వారిగా డిమాండ్ ఉన్న ప్రత్తి రకాలను అవసరం కంటే అధికమొత్తంలో తెప్పించి రైతులకు అందుబాటులో ఉంచడానికి కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలకు సంబంధించి ఈ వానాకాలం 2025 పంటకాలం కంటే ముందుగా ఎప్రిల్ మాసములోనే విత్తనాలు తెప్పించి అందుబాటులో ఉంచే విధంగా ఇప్పటికే టీజీ సీడ్స్ వారికి 1.94 లక్షల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాల సరఫరాకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, వీటి సరఫరాలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా పకడ్బంది చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ, గత అనుభవాల దృష్ట్యా డిమాండ్ ఉన్న రకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వరిపంట సాగుచేస్తున్న రైతుల నుండి బెరుకులు ఎక్కువగా రావడం, తొందరగా కంకి వెయ్యడం లాంటి ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని సరిదిద్ధి, నాణ్యమైన విత్తనాన్ని రైతులకు అందుబాటులో ఉంచేటందుకు కావాల్సిన అన్ని చర్యలు చేపట్టాలని తెలియజేశారు.

ముఖ్యంగా విత్తనోత్పత్తి చేస్తున్న రైతులు నష్టపోయిన సందర్భాలు ప్రభుత్వం దృష్టికి వస్తున్నాయని, విత్తన కంపెనీలకు రైతులకు మధ్య వారధిగా ఉన్న ఆర్గనైజర్లలో కొంతమంది రైతులకు దక్కాల్సిన ధరను కాని, చెల్లించాల్సిన డబ్బుల విషయంలో కానీ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కావున సత్వరమే సీడ్ మెన్ అసోసియేషన్ మరియు కంపెనీ ప్రతినిధులు కూర్చొని విత్తనోత్పత్తి ఒప్పందాలు కంపెనీలకు, రైతులకు మధ్య కుదిరేలా, పండించిన విత్తనానికి చెల్లించే మొత్తం కానీ, సరిగ్గా పంటరాని సందర్భంలో చెల్లించే పరిహారం కానీ రైతులకే చెల్లించే విధంగా చూడాలని, ఇకముందు ఎక్కడైనా ఇటువంటి ఫిర్యాదులు వస్తే ప్రభుత్వం ఆయా కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయాధికారులు వారివారి పరిధిలో ఉన్న విత్తన కంపెనీలను తరుచూ పర్యవేక్షించి, రైతులకు నాణ్యమైన విత్తనం అందేలా చూడాలని, అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా రైతులకు విత్తన ఎంపికలో మరియు కొనుగోళ్లలో పాటించాల్సిన విషయాలపై అవగాహన కార్యక్రమాలు రైతు వేదికలలో చేపట్టాల్సిందిగా, పోలిస్ శాఖతో సమన్వయం చేసుకుంటు గ్రామాలలో లేబుల్ లేకుండా విత్తనాలు అమ్మే వారిని నియంత్రించే విధంగా చూడాలని కోరారు.

ఇదే సందర్భంలో రాష్ట్రంలో కూరగాయల విత్తనాల లభ్యతపై మరియు దిగుబడులపై కూడా కంపెనీ ప్రతినిధులతో ఆరా తీసి, కూరగాయల విస్తీర్ణాన్ని పెంచడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరి రఘునందన్ రావుగారు, టి.జి సీడ్స్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, సీడ్స్ డైరెక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా గారు, సీడ్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

- బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు
- ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు
- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
- –రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :– పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్దితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసీసీ డ్రాఫ్టింగ్ కమిటీ సమావేశానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : ఏప్రిల్ 8, 9 తేదీల్లో గుజరాత్ లోని అహ్మదాబాద్ లో ఏఐసిసి కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, విధానాలు మరియు రాజకీయ నిర్ణయాలు రూపొందించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ కీలక పాత్ర పోషించనుంది. 15 మంది సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీని ఈనెల 24న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జనరల్ సెక్రెటరీ కేజీ వేణుగోపాల్ ప్రకటించారు. డ్రాఫ్టింగ్ కమిటీ మొదటి సమావేశం శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ అక్బర్ రోడ్ లోని ఏసిసి కార్యాలయంలో జరగ గా డిప్యూటీ సీఎం హాజరయ్యారు. కీలక కమిటీలో పార్టీ పట్ల నిబద్ధత, రాజకీయ నైపుణ్యం, అనుభవం, ఉన్నత విద్యావంతుడైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లుకు స్థానం కల్పించారు. ఏప్రిల్ 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది, ఆ తర్వాత ఏప్రిల్ 9న ఏఐసీసీ ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశాలు గత ఏడాది డిసెంబర్ లో కర్ణాటకలోని బెలగావిలో జరిగిన "నవ సత్యాగ్రహం" సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఉంటాయని ఎసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఇప్పటికే వెల్లడించారు. ఈ సమావేశాల్లో పార్టీ రాజకీయ మ్యానిఫెస్టో, సంస్థాగత మార్పులు మరియు రాబోయే ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలను డ్రాఫ్టింగ్ కమిటీలో చర్చించనున్నారు.

2023లో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నాటి సీఎల్పీ నేతగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా కీలక పాత్ర పోషించారు. జార?ండ్ 2024 శాసనసభ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించడంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమల్లు కీలక పాత్ర పోషించారు.

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ



# నేత్రదానం చేసిన మంద చంద్రయ్య

**-అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...**

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి



శుక్రవారం రోజున ఓదెల నివాసి అయిన మంద. చంద్రయ్య మృతి చెందగా నేత్రదానం పై అవగాహన కలిగివున్న కుటుంబ సభ్యులు... జాతీయ కార్యదర్శి మేర్గు. భీష్మాచారినేత మాజీ సర్పంచ్ఆకుల మహేందర్. ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కూతురు.సుజాత .అల్లుడు కృష్ణ సహకరించిన . బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొండ్ర వేణు.క్యాతం మల్లేశం. బైరి వినోద్.నవీన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన సలహాదారులు నూక రమేష్,ప్రచార కార్యదర్శి వాసు. మేర్గు. సారంగ%శీ%. క్యాతంవెంకటేశ్వర్లు డా. ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు.అల్లం.సతీష్ అభినందనలు ధన్యవాదాలు తెలపారు.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

**-రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి**
**-టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

పోరు తెలంగాణ నర్సంపేట

తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం నాడు టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి



వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో కిరాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**- టిపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్.**
**-సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



పోరు తెలంగాణ / నాంపల్లి:-రేవల్లీ

గ్రామపంచాయతీలో నూతనంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంగా కారణంగా వెనుకబడిన మునుగోడు నియోజకవర్గం లో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్డుల నిర్మాణం, నిటి కొరత లేకుండా బోర్లు వేయిస్తూ నియోజక వర్గ మహిళల కొరిక మేరకు మద్యపాన నిషేధం చేస్తూ పెదలకు సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు వంటి సామాజిక కార్యక్రమాలు చేస్తూ అణునిత్య నీయోజక వర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు మాజీ సర్పంచ్ కొన్రెడ్డి వెంకటయ్య జరుగుతున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డును వేయాలని వారు అధికారులకు తెలియజేశారు. మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీసీ రోడ్డును మంజూరు చేసిందని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు. వారి సహకారంతో రేవల్లి గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బట్టు శ్రీను యాదవ్ , సైదులు, ఏటెల్లి గిరి, కషిపాక మధు కొన్రెడ్డ్ లింగయ్య, కృష్ణయ్య మరియు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం





పోరు తెలంగాణ ఇన్చార్జి దుర్గ భవాని

బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హనుమంత్ రెడ్డి మరియుమున్సిపల్ కార్పొరేషన్ అధ్యకులు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భం గా మాట్లాడుతూ మన రాజ్యాంగం కోసం మన జాతి పిత మహాత్మా గాంధీ మరియు డా. అంబేద్కర్ గారు చాలా కృషి ఉంది అని తెలిపారు. అలాంటి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను దుర్వినియోగం చేయవద్దు అని చెప్పారు. ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఏప్రిల్ 2 నుంచి క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు నీలా గోపాల్ రెడ్డి మరియు మహిళా కాంగ్రెస్ అధ్యకురాలు శ్రీమతి ఇందిరా పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో నిరసనలు

**-పేదల కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి**
**-ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి**



పేదల దీక్షలను ఉద్దేశించి ప్రసంగించిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పోరు తెలంగాణ నెక్కొండ/ నర్సంపేటలో శుక్రవారం ఎంఎస్పి డిబిడిపిఎస్ ఆధ్వర్యంలో నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన రిలే దీక్షలు నాలుగవ రోజు చేరుకోవడం జరిగింది దీనికి సభాధ్యక్షులుగా దళితరత్న కల్లే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వ్యవహరించగా ముఖ్య అతిథిగా పెద్దారపు రమేష్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి గుడిసె వాసులకు పట్టాలు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి. నర్సంపేట పట్టణంలో నిలువనీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములనుక్రమబద్ధీకరించి ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఆచరణకు నోచుకోకపోవడంసిగ్గుచేటు అన్నారు. మరోవైపు ప్రభుత్వ భూములను కబ్జా చేసి తమ ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదల స్వాధీనంలోనిప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర గరీబస్తికాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా శిబిరానికి లిఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు దళిత రత్న కల్లేపల్లి ప్రణయ్ దీప్, ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందె రవి మాదిగ నాయకత్వం వహించగాలిదీక్షలో పేదలు జిల్లా కలెక్టర్ శ్రీమతి శారదా దేవి గారి ఫోటోతో కూడిన ప్లే కార్డ్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి దీక్షలో కూర్చున్న ప్రతినిధులు మాలతి లత రవి విమల విజయ సమ్మక్క సరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ రామకృష్ణ నాగలక్ష్మి రాజు రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎన్పీడీసీఎల్ డివిజన్ ఇంజనీర్ కు వినతి పత్రం



పోర్ తెలంగాణ: మార్చి,28 (ప్రతినిధి: చాట్ల జితేంద్ర)

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం పడగల్ గ్రామ సబ్ స్టేషన్ కమిటీ మేంబర్స్ ఆర్మూర్ ఎన్పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ పివి రాజేశ్వరరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పడగల్ సబ్ స్టేషన్ పరిధి గ్రామాలలో లైన్ ఏ బి స్విచ్లు, ఇంటర్ పోల్స్ మరియు గద్దెల నిర్మాణం చేపట్టాలని వినతి పత్రంలో కమిటీ మెంబర్స్ పేర్కొన్నారు. అనంతరం వినతి పత్రం పరిశీలించిన ఆర్మూర్ డి ఈ రాజేశ్వర్ రావు సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అంగోళ్ల రవీందర్ యాదవ్, దొడ్డికింది రాజేందర్, కొట్టాల శ్రీనివాస్, బొంకూర్ వేణు, సింగ్ చిన్న భోజన్న, గోలి సాగర్, యాళ్ల హనుమంతు, పాల్గొన్నారు

# శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



పోరు తెలంగాణ:మార్చ్,28(ప్రతినిధి-చాట్ల జితేంద్ర)

వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని జాతర కరపత్రాలు శుక్రవారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాక్ పట్ల గంగారెడ్డి,జక్కల రాజేశ్వర్,మాతపు సాయన్న,మాడవేడి గంగా కిషన్, చెండి రాములు,మరియు పురోహితులు రఘు రామాచార్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు జక్కల రాజేశ్వర్ మాట్లాడుతూ ఉగాది నుండి శ్రీరామనవమి వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి ఆశీస్సులు పొందాలని తెలియజేశారు

# రైతుల కోసం సేవా సంకల్పం - మంచిర్యాల ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద వాటర్ ప్యూరిఫైయర్ ఫ్రిజ్ ఏర్పాటు

పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి/) మంచిర్యాల

మంచిర్యాల, – రైతుల శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, అన్న నరహరి ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు, మంచిర్యాల ఆర్ డి ఓ గూడూరు శ్రీనివాస్ గారి సూచన మేరకు, రైతులకు త్రాగునీటి సదుపాయాన్ని కల్పించేలా వాటర్ ప్యూరిఫైయర్ ఫ్రిజ్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ కుమార్ గారు ప్రారంభించి, రైతులకు మేలును చేకూర్చే ఇలాంటి చర్యలు మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**రైతుల కష్టాలు - సేవా సంకల్పం**

రోజూ వందలాది రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్ డి ఓ కార్యాలయాన్ని సందర్శిస్తుంటారు. పొడిబారిన వాతావరణంలో, వేడికి తట్టుకోలేక పోవడం, తాగునీటి కోసం ఇబ్బంది పడటం తరచూ కనిపించే సమస్యలు. ఈ దృష్టితో %=ఞా% గూడూరు శ్రీనివాస్ గారు, రైతుల కోసం కార్యాలయ ఆవరణలోనే వాటర్ ప్యూరిఫైయర్ ఫ్రిజ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**దాతల ఔదార్యం - సామాజిక బాధ్యత**

ఈ గొప్ప కార్యక్రమానికి నక్షత్ర ఏర్ ఇన్ఫ్రా హైట్స్ సంస్థ చైర్మన్స్



కంపటి అనిల్ గారు మరియు చిర్ర రాజు గారు తగిన ఆర్థిక సహకారం అందించారు. వారి సహకారంతోనే ఈ మంచి కార్యం కార్య రూపం దాల్చింది. "రైతుల కోసం ఏ చిన్న సహాయమైనా చేయగలిగితే మన బాధ్యతను నెరవేర్చినట్టే" అని %=ఞా% గూడూరు శ్రీనివాస్ గారు తెలియజేశారు.

**సేవలో ముందుండే ఆలయ ఫౌండేషన్**

రైతుల శ్రేయస్సు కోసం ఆలయ ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తోంది. భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు!

# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల ఆహ్వానం

**-ఓదెల ఎంపీడీవో జీ తిరుపతి**

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసా పథకం కొరకు దరఖాస్తు చేసుకొనుటకు వయస్సు 21 నుండి 50 సంవత్సరాలు కలిగి ఉండవలెను, అలాగే వ్యవసాయ అనుబంధ రంగాల కొరకు దరఖాస్తు చేసుకోను వారి వయసు మాత్రం 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు కలిగి ఉండవలెను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం లో భాగంగా 50,000 నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ద్వారా అన్ని కులాల వారికి ఎస్సీ, ఎస్టి, బీసీ, క్రిస్టియన్స్, మైనార్టీ వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో జి తిరుపతి ఒక



ప్రకటనలో తెలిపినారు. దరఖాస్తుకు కావలసిన పత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, వికలాంగులు అయితే సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో. ఆన్లైన్లో దరఖాస్తు చివరి తేదీ ఏప్రిల్ 5 ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారు మండల పరిషత్ కార్యాలయం నందు మీ యొక్క ఫారాములు ఇవ్వగలర ని తెలిపినారు.

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ



# నిర్మల్ పోలీస్ – ఆరోగ్య భరోసా

- సమాజ భద్రత మీ బాధ్యత.
- మీ ఆరోగ్య రక్షణకూ తీసుకోవాలి జాగ్రత్త.
- మీరు బాగుంటేనే సమాజం భద్రంగా ఉంటుంది.
- డా.జి. జానకీషర్మిల ఐపిఎస్, ఎస్పీ, నిర్మల్.




**నిర్మల్ / మార్చ్ 28 ( పోరు తెలంగాణ న్యూస్) జిల్లా ప్రతినిధి.**

ప్రజల శాంతి భద్రతలు కాపాడటంలో మరియు నిరంతర ప్రజా క్షేమ కోసం పాటు పడటం లో జిల్లా పోలీసు లు బాధ్యతలు నిర్వహిస్తుంటారు. ఎండనక, వాననక నిరంతరం సొంత కుటుంబ సభ్యులకు కూడా సమయం ఇవ్వక పోయిన గాని ప్రజల శాంతి భద్రతలు కోసం ఎల్లా వేళల బాధ్యతలు నిర్వహిస్తుంటే వారి ఆరోగ్యం పాడవుతుంది గ్రహించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ వారికి ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో గల వైద్యది కారుతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షిస్తూ జిల్లాలో పోలీసులకు ఉచితంగా మెడికల్ టెస్టు లు కోసం క్యాంప్ ను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా ఎస్పీ స్వీయ పర్యవేక్షణ లో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగింది. వైద్య పరీక్షల రిపోర్టులు వచ్చిన తర్వాత సంబంధిత డాక్టర్ల కు చూపించి తగిన మందులు ఇప్పించటం జరిగింది. ఇట్టి పరీక్షలు మరియు వైద్యసేవలు ఒక నెల రోజులపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నిర్విరామంగా జరపటం లో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బంది లకు , పోలీస్ సిబ్బందికి ఈ రోజు నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించారు. వీరందరూ వీరి వీరి రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయం అని వీరిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రత లు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరు , జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీస్ ల తరుపున వీరందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని తెలియజేసారు. ఈ పరీక్షల అనంతరం సిబ్బంది వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని సిబ్బంది అంతా చాలా ఆనందంగా ఉన్నారు. ఇట్టి కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, ఎస్ఐ లు , ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# రంగస్థల నటుడు, వాగ్గేయకారుడు పొనకంటి దక్షిణామూర్తి కి ఘన సన్మానం.




**పోరు తెలంగాణ , మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి ( మంత్రి గజానంద్).**

ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవం సందర్భంగా హైదరాబాద్, రవీంద్రభారతి లో లక్షెట్టిపేట మండలం, ఇటిక్యాల గ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల నటుడు వాగ్గేయ కారుడు పొనకంటి దక్షిణామూర్తికి తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య హైద్రాబాద్ వారిచే ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా నాటక అకాడమీ కి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు డా? శరత్ బాబు మరియు కార్య దర్శి కొండు జనార్ధన్ కి నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర కమీటి వారు సన్మానించారు.

# ఓదెల సెర్ఫ్ ఉద్యోగులకు శిక్షణ

-పలు రంగాలపై అధ్యయనం ప్రశంస పత్రాలు అందజేతలి




**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పనిచేసే ఉద్యోగులకు రానున్న రోజుల్లో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్ళుటకు పలు ప్రత్యేక రంగాలపై ప్రత్యేక శిక్షణను నిర్వహించారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సేర్ప్) రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళా సభ్యులను వారు స్వంతహాగా గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలు ,%జూ% చిన్న పార్టీ సంస్థలను లేక సేవా కార్యక్రమాలను చేసే విధంగా వారికి అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని పరిశ్రమలను ఏ విధంగా ప్రారంభించుకోవాలి అనే అంశం మీద సెర్ఫ్ సీఈఓ నిర్ణయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఇద్దరు ఏపిఎం లు ఇద్దరు సీసీలను ఎంపిక చేసి వారికి హైదరాబాద్ యూసుఫ్ గూడ లో ఉన్నటువంటి దేశంలో ఒకటైన ఎన్ఐఎంఎస్ఎంఈ శిక్షణ కేంద్రంలో ఐదు రోజుల శిక్షణను ఇప్పించడ%శీ% జరిగింది. పెద్దపెల్లి జిల్లా నుండి సీసీలు మారెల్లశ్రీనివాస్, రాజ్ కుమార్, ఏపిఎంలు పోచం, గీత లను ఎంపిక చేసారు. శిక్షణ చివరి రోజున ప్రశంస పత్రాన్ని నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్ చేతుల మీదుగా మారెళ్ళ శ్రీనివాస్ ప్రశంస పత్రాన్ని అందకున్నారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూల సంస్థను మరింత అభివృద్ధి చేసే దశలో ముందడుగు వేస్తున్న తరుణంలో రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగుతున్న వ్యవస్థలో భాగంగా ఈ శిక్షణ ఎంతో ప్రాముఖ్యతతో చోటుచేసుకుందని అన్నారు. ఈనెల 24 నుండి 28 శుక్రవారం వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం తమకు సంస్థ ముందడుగు వేయుటకు మార్గం చూపుటకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవానికి విరాళం అందజేత.

**పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా, చెన్నూరు నియోజకవర్గ ప్రతినిధి. ( మంత్రి గజానంద్ ).**



మంచిర్యాల జిల్లా, చెన్నూరు మండలం, సుద్దాల గ్రామంలో ఉన్న శ్రీ సీతారాముల ఆలయానికి కాంగ్రెస్ నాయకులు 5000 రూపాయల విరాళాన్ని అందించారు. సీతారాముల కళ్యాణ మహోత్సవ ధూప దీప నైవేద్యం కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగిరి మల్లేష్, పెగుడ గట్టయ్య, మరియు రామగిరి వెంకటస్వామి, కలసి 5000 రూపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని కృపాకటాక్షాలు అందరిపై ఉండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు.

# బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి హుండీ లెక్కింపు



**నిర్మల్ / బాసర / మార్చ్ 28 ( పోరు తెలంగాణ న్యూస్) జిల్లా ప్రతినిధి.**

శుక్రవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి 43 రోజుల ఆలయ హుండీ లెక్కింపు చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిర్మల్ జిల్లా వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాఠక్,43 రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగా సమకూరినది.నగదు యాభైమూడు లక్షల ముప్పై ఆరు వేల ఒక వంద డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే వచ్చినట్లు తెలిపారు. (53,36,176/-) మిశ్రమ బంగారం 73గ్రా??, మిశ్రమ వెండి 02కి??100 గ్రా.లు, విదేశీ కరెన్సీ 21%అశీం% నోట్లు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో %ఖ%. సుధాకర్ రెడ్డి , ఏఈఓ సుదర్శన్ గౌడ్ , దేవస్థాన వైదిక /పరిపాలనా సిబ్బంది, టీజీబీ బ్యాంక్ సిబ్బంది, బాసర పోలీసు సిబ్బంది, దేవస్థాన హెూం గార్డ్స్ వాగ్దేవి సొసైటి సభ్యులు మరియు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి రాజన్న సిరిసిల్ల,కామారెడ్డి నిర్మల్ నిజామాబాద్ జిల్లా వార్లతో పాటు నృసింహ సేవాసమితి సికింద్రాబాద్ వారు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదానికి గురైన ఇల్లు

-భరోసానిచ్చిన మాజీ ఎమ్మెల్యే

**నిర్మల్ / కుబీర్ / మార్చ్ 28 ( పోరు తెలంగాణ న్యూస్) జిల్లా ప్రతినిధి.**



కుబీర్ మండలంలోని కుప్టి గ్రామంలో జలధర్ కర్ శ్రీనివాస్ ఇల్లు అగ్ని ప్రమాదనికి గురి కావటం జరిగింది. ఆస్థి నష్టం బాగా జరిగింది.ఈ విషయాన్ని మాజీ శాసనసభ్యులు జి విఠల్ కి దృష్టికి తీసుకోరాగా మాజీ శాసనసభ్యులు ఆ కుటుంబంకు భరోసాను ఇచ్చి ఈ విషయాన్ని మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం ఇప్పిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

-అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్.

**అదిలాబాద్ / బోత్ / మార్చ్ 28 ( పోరు తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి..**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చౌరస్తాలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కిసాన్ మోర్చా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల అప్పుడు రైతులకు మభ్య మాటలు చెప్పి అధికారంలో వచ్చిన రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని మరియు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పసల్ బీమా యోజన పథకం ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని, రైతులందరికీ రుణమాఫీ వెంటనే చెల్లించాలని, రైతుబంధు అర్హులైన వారికి రైతుబంధు అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, మరియు గత ఏడాది వర్షాకాలంలో అకాల వర్షం వల్ల పంటలు పండక నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేసి ఆదుకోవాలని లేని పక్షాన రాష్ట్రం మొత్తం ధర్నాలు దీక్ష కార్యక్రమాలు, తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని నిర్వహించడం




జరిగింది.తరువాత అదిలాబాద్ జిల్లా రైతుల తరఫున కలెక్టర్ కి రైతుల సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, అదిలాబాద్ జిల్లా ముఖ్య నాయకులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు మండల నాయకులు, మాజీ జెడ్పిటిసి ఎంపిటిసి శక్తి కేంద్ర అధ్యక్షులు బోథ్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రైతులు పాల్గొనడం జరిగింది.

# పెద్దల సమక్షంలో ఇద్దరమ్మాయిలను పెళ్లి చేసుకున్న యువకుడు



**పోరు తెలంగాణ ప్రతినిధి. కొమురం భీం జిల్లా మార్చి 28**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో జరి గిన పెళ్లి ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. సూర్యదే వ్ అనే యువకుడు.. లాల్ దేవీ, జల్కర్ దేవీలను ప్రేమించాడు. ఇద్దరు అమ్మాయిలు కూడా సూర్యదేవ్ ను మనసారా ప్రేమించారు. ముగ్గురు కలిసి ఉండేందుకు తమకు అభ్యంతరం లేదని కూడా వాళ్లు ముందే మాట్లాడు కున్నారు. ఈ క్రమంలో మొ దట పెద్ద వాళ్లు అంగీకరించ కున్న.. ఆతర్వాత వీళ్ల ప్రేమను చూసి, అర్థం చేసు కుంటా మన్న మాటల్ని విని పెద్దలు వీళ్ల పెళ్లిళ్లకు అంగీకరించారు. ఈక్రమంలో యువకుడు.. ఇద్దరమ్మాయిలతో ఒకేసారి పెళ్లిని చేసుకున్నాడు. లాల్ దేవీ, జల్కర్ దేవీలతో పెళ్లి పత్రిక కూడా కొట్టించాడు. అంతే కాకుండా.. అందరి ముందు.. పెళ్లి మండపం లో.. ఇద్దరమ్మాయిలతో పెళ్లివేడుక గ్రాండ్ గా జరిగింది. వీళ్ల పెళ్లికి గ్రామస్థులంతా తరలివచ్చారు. అందరి ముందు సప్తపది ఏడడుగులు వేసి.. మూడు మూళ్లు ఇద్దరి మెడలో వేర్వేరుగా కట్టాడు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్గా మారింది. దీన్ని చూసిన నెటిజన్లు నువ్వు గ్రేట్ భయ్యా.. అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఒక పెళ్లికే నానా తంటాలు పడుతున్న ఈ రోజుల్లో నువ్వు ఒకేసారి రెండు పెళ్లిళ్లుచేసుకున్నా వ్.. నువ్వు తోపు భయ్యా.. అంటూ ఫన్నీగా కామెంట్లు చేస్తున్నారు.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

-తైక్వాండో విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు
- ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుంది
- తైక్వాండో విజేతలను అభినందించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు

**పోరు తెలంగాణ/చండూర్:**



ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 23వ తేదీ ఆదివారం నాడు చందూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన యునైటెడ్ నలగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ -2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో సాత్విక, అకిరా నందన్, విగ్నేష్, శ్రీమాన్, అభిలాష్, దేవ వర్షిని, సాయితేజ, చంద్ర దీపక్ స్వర్ణ పతకాలు, అక్షర, ఓలివ్ శ్రేష్ట, రుషిక, మనోజ్, శివప్రసాద్, లిత్విక్, మోహన్ లు రజత పతకములు, సంతోష్, సాత్విక్, ఆంజనేయులు, రాజు, యాదగిరి, చంద్రేశ్వర్, ఆదిత్య, ప్రణవ్, గణేష్ రిత్విక్ రెడ్డి, వినయ్ తేజ, వరుణ్ తేజ్, మన్విత కాంస్య పతకాలను సాధించారు. వీరిని శుక్రవారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు , చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయాలి

-మంత్రి తుమ్మెలను కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**పోరు తెలంగాణ న్యూస్ మార్చి 29, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్/మానకొండూర్ రైతులకు మేలు చేకూర్చే విధంగా రాయితీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లు విరివిగా మంజూరు చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా రైతాంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. చిన్న, సన్నకారు రైతన్నలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లతోపాటు డ్రిప్ పరికరాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా మానకొండూర్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యగల మండలాల్లో బిందు సేద్యాన్ని ప్రోత్సహించేలా పరికరాలు అందించాలని కోరారు. అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల సద్వినియోగానికి డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర్ల సేద్యం) మాత్రమే రైతులకు ప్రత్యామ్నాయ మార్గమని, అందుకే వీటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

పోరు తెలంగాణ
R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
డిజిటల్ తెలుగు దినపత్రిక
శనివారం 29 - 03 - 2025

# ఈఎంఐ లు కట్టేవాళ్లకు గుడ్‌న్యూస్ : తగ్గనున్న బ్యాంక్ వడ్డీ రేట్లు

**పోరు తెలంగాణ న్యూస్ డెస్క్// ఢిల్లీ**

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి రెండు నెలలకు ఒకసారి మానిటరీ పాలసీ సమావేశాలను నిర్వహిస్తుందని మనందరి తెలిసిందే. అయితే ఈ సారి ఇవి ఏప్రిల్ 7 నుంచి 9 వరకు కొనసాగనున్నాయి. ఇప్పటికే అమెరికా, యూరోపియన్ సెంట్రల్ బ్యాంకులు భారీగా వడ్డీ రేట్లను ఇప్పటికే తగ్గించాయి. అయితే ఆర్బీఐ కొత్త గవర్నర్ వచ్చిన తర్వాత వడ్డీ రేట్ల తగ్గింపుపై ఎక్కువగా ఫోకస్ కొనసాగుతుండటంతో ప్రజలు సైతం కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. రానున్న నెలలో కూడా వరుసగా రెండవసారి వడ్డీ రేట్ల తగ్గింపు ప్రకటన ఉండవచ్చని రాయిటర్స్ వార్తా సంస్థ ఆర్థిక నిపుణులతో నిర్వహించిన పోల్ చెబుతోంది. దీని తర్వాత ఈ ఏడాది ఆగస్టులో మరోసారి చివరిగా వడ్డీ రేట్ల కోతలు ఉండవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం 7 నెలల కనిష్ఠానికి చేరుకుని 3.61 శాతంగా ఫిబ్రవరిలో నమోదు కావటంతో రేట్ల తగ్గింపు నిర్ణయానికి ఇది సహాయపడనుంది. అయితే మరోపక్క ఆర్థిక సంవత్సరంలో ఎకానమీ 6.4 శాతం వృద్ధి రేటుతో కొంత మందగమనంలో కొనసాగనున్నట్లు అంచనాలు ఉన్నాయి. ఈ



పరిస్థితులు రిజర్వు బ్యాంకుకు కొంత మేర వడ్డీ రేట్లను కత్తిరించటానికి అనువైన అవకాశాన్ని ఇవ్వనున్నాయి. రాయిటర్స్ నిర్వహించిన పోల్ లో పాల్గొన్న 60 మంది ఆర్థిక నిపుణుల్లో దాదాపు 54 మంది ఈసారి ఎంపీసీ సమావేశంలో 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటు తగ్గింపును ఆశిస్తున్నట్లు వెల్లడించారు. కేవలం ఒక్క నిపుణుడు మాత్రం 50 పాయింట్ల తగ్గింపును ఆశిస్తున్నట్లు చెప్పారు. చాలా కాలంగా కొనసాగుతున్న అధిక వడ్డీ రేట్ల కారణంగా ఆర్థిక వ్యవస్థలో డబ్బు సర్కులేషన్ తగ్గటంతో ప్రజల వినియోగం తగ్గిందనే వాదనలు ఉన్నాయి. ఇది పడిపోయిన రియల్టీ, తగ్గిన పెట్టుబడుల రూపంలో కూడా మందగమనాన్ని సూచిస్తోంది. ప్రస్తుతం రెపో రేటు 6.25 శాతం వద్ద ఉండగా.. అది ఏప్రిల్, ఆగస్టు తగ్గింపులతో నెమ్మదిగా 5.75 శాతానికి చేరుకోవచ్చని తెలుస్తోంది.

**రెపో రేటు తగ్గింపుతో తగ్గనున్న ఈఎంఐలు..**

వాస్తవానికి రిజర్వు బ్యాంక్ తన రెపో రేట్ల తగ్గింపును ప్రకటించటం వల్ల వివిధ రుణాల చెల్లింపుదారులు ప్రయోజనం పొందుతారు. రెపో రేటు తగ్గింపుతో దీనికి అనుసంధానించబడిన రుణాల వడ్డీ రేట్లు తగ్గటంతో చెల్లించాల్సిన ఈఎంఐలు తగ్గుతాయి. ప్రధానంగా కార్ లోన్స్, హెూమ్ లోన్స్ కలిగిన రుణగ్రహీతలపై రుణ భారం తగ్గుతుంది. అయితే దీనిని ఈఎంఐ నెలవారీ చెల్లింపులు తగ్గించుకోవటం లేదా చెల్లించాల్సిన ఈఎంఐ అలాగే ఉంచి లోన్ కాలాన్ని తగ్గించుకోవటం అనే రెండు ఎంపికలు అందుబాటులో ఉంచాయి. రిజర్వు బ్యాంక్ ప్రకటించే రేటుకు అనుగుణంగానే పర్సనల్ లోన్స్ రేట్లతో పాటు బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆఫర్ చేసే వడ్డీ వంటివి కూడా మారిపోతుంటాయి.

# ప్రయాణికులకు తాత్కాలిక బస్ షెల్టర్ వేయడం హర్షనీయం

**-అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు**

**-సంఘం వినతికి స్పందించిన అధికారులు**



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి// లక్షెట్టిపేట**

ఎండాకాలం ప్రారంభమైనప్పటి నుండి ఎండలు మండిపోతున్నందున ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బస్ షెల్టర్ నిర్మించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశామని దానికి స్పందించి మున్సిపల్ అధికారులు బస్ షెల్టర్లు వేయడం హర్షనీయమని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నూతనంగా వేసిన బస్ షెల్టర్లను స్థానిక నాయకులతో కలిసి స్పందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రయాణికులు బాధలు అర్థం చేసుకొని బస్ షెల్టర్లు ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్, మేనేజర్, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, బొల్లెడ్ల విజయ్, చాతరాజు రాజేష్, అలుగునూరి నరేష్, కండె మొగిలి, అసాది చిన్నన్న, తోగరు బాపు, అడ్లూరి శివ, సునీల్, పెండెం రాజా శేఖర్, అసాది సురేష్, పాపన్న తదితరులు పాల్గొన్నారు.


# ఉగాది నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ / మార్చ్ 28 ( పోరు తెలంగాణ న్యూస్) జిల్లా ప్రతినిధి.**

నిర్మల్ జిల్లా కేంద్రం కలెక్టరేట్ కార్యాలయంలో ఉగాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కొత్త డైరీ ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కిషోర్ కుమార్ మరియు ఆర్డీవో రత్న కళ్యాణి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మామడ తాసిల్దార్ సుధాకర్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాబురావు ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు మహిళ జిల్లా అధ్యక్షులు పుష్ప సమస్త కార్యవర్గ సభ్యులు మహేందర్, విజయ్, ప్రవీణ్, జగన్ సాయన్న, కమల్ సింగ్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ (యూనిట్) కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# చిరుతల రామాయణం పట్టాభిషేక మహెూత్సవంలో పాల్గొని పాత్రధారులకు సన్మానం చేసిన బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్.



**పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-**

పెద్దపల్లి నియోజకవర్గం , పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో చిరుతల రామాయణం పట్టాభిషేక మహెూత్సవ నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ నాయకులు, ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొని పాత్రధారులకు సన్మానం చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అన్నదాన కార్యక్రమం తధానంతరం ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న కళాలను బ్రతికిస్తున్నటువంటి కళాకారులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతోషాతో ఉండాలని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గురువులు తాళ్ళపెల్లి రాజేశం గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, బయ్య కొమురయ్య, కారుపాకల కనకయ్య, కందుల శ్రీనివాస్, కుడిక్యాల రమేష్,వ్యాకల తిరుపతి యాదవ్,పడాలశ్రీనివాస్ గౌడ్ మరియు గ్రామస్తులు, చుట్టుపక్కల ఉన్న గ్రామల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# కొమరం భీం జిల్లాలో ఒకే పెళ్లి మండపంలో ఇద్దరు యువతులతో వివాహం చేసుకున్న ఓ యువకుడు.

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి కొమరం భీం**




కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ముందుగానే శుభలేఖలను కూడా ఆ ఇద్దరు యువతులను పెళ్లి చేసుకుంటున్నట్లు అచ్చు వేయించాడు 500 మంది అతిథుల సమక్షంలో ఆ ఇద్దరి మెడలో తాళి కట్టాడు. ఆ తర్వాత ఆ జంటను.. సారీ, ముగ్గురు కదా, జంట అనలేం.. ఆ భర్త... భార్యలను అతిథులందరూ ఆశీర్వదించారు.. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని లింగాపూర్ మండలం గుమ్నూర్ గ్రామంలో జరిగిన ఈ పెళ్లి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పెళ్లి ఫోటోలు, శుభలేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ యువకుడు ఇద్దరు యువతులతోనూ ప్రేమలో పడటం. ఆ విషయం తెలిసి కూడా ఇద్దరి యువతులు యువకుడితో కలిసి జీవించడానికి నిర్ణయించుకున్నారు. ఒకే వేదికపై ఈ పెళ్లి తంతు జరగడం విశేషం.యువకుడు మామూలు రైతు కుటుంబంలో జన్మించాడు., మూడేళ్ల కిందట మొదలైన అతడి ప్రేమ ప్రస్థానం ఇలా సాగింది..


# రేపే ఈ ఏడాదికి తొలి సూర్యగ్రహణం



ఈ ఏడాది తొలి సూర్యగ్రహణం రేపు ఏర్పడనుంది. అయితే భారత కాలమానం ప్రకారం ఇది రాత్రివేళ సంభవిస్తుండటంతో మనదేశంలో కనిపించదని ఖగోళ సైంటిస్టులు చెబుతున్నారు. ఆసియా, ఆఫ్రికా, యూరప్, అట్లాంటిక్, ఉత్తర, దక్షిణ అమెరికాలోని పలు దేశాల్లో సూర్యగ్రహణం కనువిందు చేయనుంది. అక్కడి కాలమానం ప్రకారం మ.2.20 గంటలకు ప్రారంభమై సా.4.17 గంటలకు సంపూర్ణ దశకు చేరుకుంటుంది. సా. 6.13 గంటలకు సూర్య గ్రహణం పూర్తవుతుంది.

# కిసా గౌతమి కథ

**కుత్బుల్లాపూర్ పోరు తెలంగాణ దినపత్రిక, మార్చ్ 28.**



ఒకానొకప్పుడు కిసా గౌతమి అనే ఒక స్త్రీకి ఒక కుమారుడు పుట్టాడు. ఆమె ఆ కుమారుడిని ఎంతో ప్రేమగా పెంచుకుంది. దురదృష్టవశాత్తు, ఆమె కుమారుడు చిన్న వయసులోనే చనిపోయాడు. ఆ దుఃఖాన్ని తట్టుకోలేక, కిసా గౌతమి తన కుమారుడి మృతదేహాన్ని పట్టుకుని, మందుల కోసం ఊరంతా తిరిగింది. ఎవరైనా తన కుమారుడిని బ్రతికించగలరేమోనని ఆమె ఆశించింది. ఆమె పరిస్థితిని చూసిన ఒక వ్యక్తి ఆమెకు గౌతమ బుద్ధుడిని కలవమని సలహా ఇచ్చాడు. కిసా గౌతమి బుద్ధుడి వద్దకు వెళ్లి, తన కుమారుడిని బ్రతికించమని వేడుకుంది. బుద్ధుడు ఆమెను ఓదార్చి, "మీరు ఆవగింజలు తీసుకురండి, కాని ఆ గింజలు ఎవరి ఇంట్లోనైతే మరణం సంభవించలేదో ఆ ఇంటి నుండి మాత్రమే తీసుకురావాలి" అని అన్నారు. కిసా గౌతమి ఆవగింజల కోసం ఊరంతా తిరిగింది, కాని ఆమెకు మరణం సంభవించని ఇల్లు ఒక్కటి కూడా కనిపించలేదు. ప్రతి ఇంట్లో ఎవరో ఒకరు చనిపోయినవారు ఉన్నారు. అప్పుడు కిసా గౌతమికి జీవితం యొక్క అనిత్యత్వం గురించి అర్థమైంది. మరణం అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని, తన కుమారుడు మాత్రమే చనిపోలేదని ఆమె గ్రహించింది. ఆమె తన కుమారుడి మృతదేహాన్ని దహనం చేసి, బుద్ధుని వద్దకు తిరిగి వచ్చింది. బుద్ధుడు ఆమెకు ధర్మాన్ని బోధించాడు. ఆమె బుద్ధుని శిష్యురాలై, జ్ఞానోదయం పొందింది.

**ఈ కథ యొక్క నీతి:**

మరణం అనేది జీవితంలో ఒక భాగం. దుఃఖాన్ని అధిగమించడానికి జ్ఞానం మరియు అవగాహన అవసరం. అన్ని జీవులు మరణానికి లోబడి ఉంటాయి. ఈ కథ మనకు జీవితం యొక్క అనిత్యత్వం గురించి, దుఃఖాన్ని ఎలా అధిగమించాలో నేర్పుతుంది. ఇది మనందరికీ ఉపయోగపడే ముఖ్యమైన పాఠం.

**-వ్యాసకర్త**

**ఆకుల కరుణ.**

**తెలుగు ఉపాధ్యాయురాలు.**

# కరీంనగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎందుకు తీసుకు వస్తున్నారు.?

**-ఇప్పుడే నీటి కష్టాలు మొదలైతే వేసవి వరకుతాగునీటిని ఎలా సరఫరా చేస్తారు.**

**-మీడియా సమావేశంలో బిజెపి నాయకులు తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**పోరు తెలంగాణ న్యూస్ మార్చి 29, కరీంనగర్ ప్రతినిధి కరీంనగర్**

కరీంనగర్ ఎల్ఎండిడ్యాం నుండి కిందికి నీటిని వదులుతూ డే బై డే తాగునీటిని అందిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.. డేడ్ స్టోరేజ్ రాకముందే ఎస్సారెస్పీ నుండి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయాలి అని, ప్రజలకు తాగు నీటి కష్టాలు తేవాలని కుట్రలు చేస్తే , బిజెపి చూస్తూ ఊరుకోదు.. లోయర్ మానేరు డ్యాం నుండి ప్రణాళిక లేకుండా నీటిని కిందికి విడిచి పెడుతూ , కరీంనగర్ పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తీసుకు వస్తున్నారని , ప్రస్తుతం డే బై డే నీటిని సరఫరా చేస్తే, రాబోయే కాలంలో తాగునీటిని సరఫరా చేస్తారా...? లేకపోతే ప్రజలను మంచినీళ్ల కోసం గోస పడేలా చేస్తారా...? అని బిజెపి నాయకులు , తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ప్రశ్నించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్ లో ఐదున్నర టీఎంసీల నీరు మాత్రమే ఉందని , అలాంటప్పుడు నీటిని కిందికి వదిలితే కరీంనగర్ ప్రజల తాగునీటి అవసరాలను ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం ఉన్న నీటిలో రెండు టీఎంసీల వరకు సిల్ట్ ఉంటుందని అధికారులే చెబుతున్నారని, ఉన్న మూడు టీఎంసీలను పూర్తిగా కిందికి వదిలితే , డ్యామ్ లో నీళ్లు ఎక్కడుంటాయన్నారు. కనీసం తాగునీళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడతారా..? ఇదేమి కుట్ర...? ప్రజల మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి అంత కోపం ఎందుకు...? 16 నెలల్లో కరీంనగర్ లో ఒక్క అభివృద్ధి పని చేపట్టలేదు., మీరు అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు , కనీసం ప్రజలకు తాగునీటిని సరఫరా చేయండి , ఇప్పటివరకు కరీంనగర్ ప్రజలు నీళ్ల కోసం ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవు., ప్రజలను, ముఖ్యంగా మహిళలను నీళ్ల కోసం ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకురావద్దన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకొని తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, జిల్లా ఇన్చార్జి మంత్రి , మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్లు ఇప్పటి నుంచే తగిన చర్యలు చేపట్టాలని, . వెంటనే ఎస్సారెస్పీనుండి నాలుగు టీఎంసీల నీటిని లోయర్ మన డ్యామ్ కు విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలకు తాగునీటి కష్టాలు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని బిజెపి ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, దుర్శెట్టి అనుప్, చంద్రమౌళి , వంగల పవన్, బిజెపి నాయకులు కటకం లోకేష్, బొంతల కళ్యాణ్ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్ ,పొన్నం మొండయ్య గౌడ్, కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సిసిఎస్ పోలీసుల దాడులు



**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి//జగిత్యాల**

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిసిఎస్ పోలీసు లు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 22920 రూపాయలు, ఆరు మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు పల్లవి స్కూల్ విద్యార్థి ఎంపిక.

**పోరు తెలంగాణ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-**



పెద్దపల్లి పట్టణంలోని పల్లవి స్కూల్ ఆరవతరగతి విద్యార్థి రాజుకుమార్ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్‌హెూతంగ్-త మార్షల్ ఆర్ట్స్ పోటీలలో అండర్ 14హా - 44 విభాగంలోహా పాల్గొని బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలు ఏప్రిల్ 7 నుండి 12 వరకు మణిపూర్ రాష్ట్రంలో జరగనున్నాయి. వీరిని పల్లవి స్కూల్ కరస్పాండెంట్ శోభారాణి ప్రిన్సిపల్ వాణి, మరియు అధ్యాపకుల బృందం.కరాటే మాస్టర్ వెంకటేష్ అభినందించారు. స్కూల్ కరస్పాండెంట్ శోభారాణి మాట్లాడుతూ మా యొక్క విద్యార్థి ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది అని అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా బంగారు పతకం సాధించి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైకోర్ట్ మహిళా ఎస్జిక్యూటివ్ మెంబెర్ గా ఎలక్షన్ లో విజయం సాధించిన ఎన్ టి లావణ్య

**నిర్మల్ / మార్చ్ 28 ( పోరు తెలంగాణ న్యూస్) జిల్లా ప్రతినిధి.**



నిర్మల్ జిల్లాకు చెందిన ఎన్ టి లావణ్య అద్భుత విజయాన్ని సాధించారు. హైకోర్ట్ అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో మహిళ ఎక్జిక్యూటివ్ మెంబర్ గా పోటీ చేసి ఘన విజయం సాదించిన కూమారి ఎన్ టి లావణ్య కు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. అతి చిన్న వయసులో హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ, ఈ ఎన్నికల్లో గెలుపొందడాన్ని అభినందిస్తున్నారు. ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని, ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. గెలుపొందిన లావణ్యకు శుభాకాంక్షలు. తెలియజేశారు.ఆమె మరెన్నో విజయాలు సాదించాలని మనస్పూర్తిగా ఆశీర్వదిస్తున్నారు.

Published, Editor, Owned by : KONDA PRAVEEN KUMAR, Printed at Vasu Offset Printers, Gangareddy Road, Town & Mdl, District : Mancherial 504208 (T.S.) Published at H.No. 5-126, Beet Bazar, Laxettipet Town & mdl, District : Mancherial 504215 (T.S.). Editor : Konda Praveen